ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

శుక్రవారం, 23 ఆగస్టు 2024 www.prajaaswaramdaily.com 4 PM

కూర్చీలోనే ప్రసవం..

- గర్భిణికి బెడ్ కేటాయించడంలో నిర్లక్ష్యం
- నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఘటన
- వైద్యుల తీరుపై ఆగ్రహం

నల్గొండ, ఆగస్టు 23 (ప్రజాస్వరం) : నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో అశ్విని అనే మహిళ కుర్చీలోనే బిడ్డకు జన్మనిచ్చింది. ఈరోజు తెల్లవారు జామున ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతో వచ్చిన మహిళను ఆస్పత్రిలో చేర్చుకోవడానికి వైద్య సిబ్బంది నిరాకరించింది. పురిటి నొప్పులు వస్తున్నాయని చెప్పినా సిబ్బంది ఆసుపత్రిలో చేర్చుకోవడానికి ఒప్పుకోకపోవడంతో.. గర్భిణి అశ్విని కుర్చీలో కూర్చుండగానే తీవ్ర రక్తస్రావం అయింది. దీంతో రక్తస్రావం చూసిన వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కసారిగా పరుగులు పెట్టి నానా హాంగామా చేశారు. అయితే, నేరేడుగొమ్మకు చెందిన అశ్వినికి పురిటి నొప్పులు రావడంతో దేవరకొండలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. మూడవ కాన్పుకు పురిటి నొప్పులతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణి పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యుల తీరుపై బాధితురాలి కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు. రక్షణమే వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు హనుమకొండ ముందు ఆందోళనకు దిగారు.

చోటెవరికో?

ఖర్గే, రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ భేటీ

- ఏఐసీసీ కార్యాలయంలో అగ్రనేతలతో సమావేశం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం, మంత్రులు, ముఖ్య నేతలు
- మంత్రివర్గ విస్తరణపై కీలక చర్చ
- మరో నలుగురికి ఛాన్స్?
- ఆశావహుల్లో ఉత్కంఠ

న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ప్రజాస్వరం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలను పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పలువురు మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షుడి మార్పు, మంత్రివర్గంలో మార్పులు, పెండింగ్ లో ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఈ భేటీలో చర్చ జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపిక, కేబినెట్ విస్తరణపై గతంలోనూ పలుమార్లు చర్చలు జరిగాయి. అయితే రాష్ట్ర ముఖ్య నేతల మధ్య ఏకాభిప్రాయం రావాల్సి ఉంది.

మంత్రివర్గ కూర్పుపై చర్చ

మంత్రివర్గంలోకి మరో ఆరుగురిని తీసుకునే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం నలుగురిని తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాబితాలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్, మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, వాకాటి శ్రీహరి ముదిరాజ్ లలో నలుగురికి చోటు దక్కనుందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పీసీసీ అధ్యక్ష పదవిలో జీవన్ నుంచి మధుయాష్కీ గౌడ్, మహేశ్ కుమార్ గౌడ్, సంపత్ కుమార్, లక్ష్మణ్ కుమార్, బలరాం నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని వీరిలో ఒకరికి అవకాశం దక్కవచ్చని భావిస్తున్నారు.

దళితబంధుపై నిరసన గళం

ప్రజాభవన్ వద్ద లబ్ధిదారుల ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజాస్వరం): దళితబంధు బాధితులు పంజాగుట్ట నుంచి ప్రజాభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దళితబంధు రెండో విడత నిధుల విడుదల జాప్యంపై లబ్ధిదారులు ప్రజాభవన్ వద్ద ఆందోళన చేపట్టారు. దళితబంధుకు ఎంపికైనవారి ఖాతాల్లో డబ్బులు వెంటనే జమచేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. దళితులపై సీఎం రేవంత్ వివక్ష చూపుతున్నారని వారు మండిపడ్డారు. తమకు ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. సుమారు 500 మంది లబ్ధిదారులు ఈ నిరసనలో పాల్గొన్నారు. దళితులు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. తొలి విడుతలో 38,323 దళిత కుటంబాలకు రూ.10 లక్షల చొప్పున జీఆర్ ఎస్ సర్కార్ రూ.4,441.8 కోట్లు మంజూరు చేసింది. గతేడాది అక్టోబర్ 2న రెండో విడుత కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ప్రారంభించింది. రెండో విడుత దళిత బంధు కోసం 2023-24 బడ్జెట్ లో గత ప్రభుత్వం రూ.17,700 కోట్లు కేటాయించింది. హుజూరాబాద్ మినహా రాష్ట్రంలోని 118 నియోజకవర్గాలలో.. ఒక్కో నియోవర్గంలో 1100 కుటుంబాలకు ఎంపిక చేసి మొత్తం 1.30 లక్షల కుటుంబాలకు దళిత బంధు పథకాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా అర్హులను కూడా ఎంపిక చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో లబ్ధిదారులకు నిధుల పంపిణీ నిలిచిపోయింది

డీజీపీని కలిసిన కేటీఆర్

తిరుమలగిరి, కొండారెడ్డిపల్లి ఘటనలపై ఫిర్యాదు

హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజాస్వరం) : తెలంగాణ డీజీపీ జితేందర్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కలిశారు. నిన్న తిరుమలగిరిలో బీఆర్ఎస్ పార్టీ ధర్నా శిబిరంపై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిపై ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో బాంబుల సంస్కృతి తిరిగి తీసుకువస్తున్నారని ఆరోపించారు. పోలీసుల స్వయంగా ధర్నా శిబిరంపై దాడి చేయడం, బెంబుల్ పీకేసే కార్యక్రమాలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలపైనా కేటీఆర్ ఫిర్యాదు చేశారు. అంతేకాదు.. రాష్ట్రంలో రుణమాఫీ జరిగిన తీరుపై.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లికి పోయిన ఇద్దరు మహిళా జర్నలిస్టులపైన, ఇతర జర్నలిస్టుల పైన దాడి చేసిన తీరునూ ఖండించారు. ఈ సందర్భంగా దాడి ఘటనపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొంతకాలంగా పోలీసులు అతుత్సాహంతో ప్రవర్తిస్తున్నారని.. వారిపైన ఓ కన్నేసి ఉంచాలని కోరారు. ప్రతిపక్ష నాయకులపైన పోలీసులు పెడుతున్న అక్రమ కేసులు, చేస్తున్నా హింసపైన ఈ సందర్భంగా కేటీఆర్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. అంతేకాదు.. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకల్లో పోలీస్ అధికారులు పాల్గొనడాన్ని కూడా కేటీఆర్ డీజీపీకి గుర్తుచేశారు. కేటీఆర్ వెంట భారీగా బీఆర్ఎస్ శ్రేణులు కూడా డీజీపీ ఆఫీస్ కు వచ్చారు.

కాంగ్రెస్ ఖాతాలోకి

మహబూబ్‌నగర్ డీసీసీబీ

చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మావిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఆగస్టు 23 (ప్రజాస్వరం) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. జిల్లా సహకార బ్యాంకు (డీసీసీబీ)కి నాలుగున్నరేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. 13 స్థానాలు గెలుచుకుని చైర్మన్ పదవిని చేజిక్కించుకుంది. అనారోగ్య కారణాంతో చైర్మన్ నిజాంపాషా ఇటీవల తన పదవికి రాజీనామా చేయడంతో చైర్మన్ ఎన్నిక అనివార్యమైంది. దీంతో నేడు ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఉదయం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై ముగిసే సమయానికి కాంగ్రెస్ నేత, పాన్‌గల్ సింగిల్ విండో చైర్మన్ మావిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఒక్కరి నామినేషన్ మాత్రమే దాఖలైంది. ఈ నేపథ్యంలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. డీసీసీబీలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా 11 మంది ఎన్నికకు హాజరయ్యారు. కాగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన డైరెక్టర్లలో ఎక్కువ మంది కాంగ్రెస్‌లో చేరారు.

నిలకడగా కవిత ఆరోగ్యం

ఎయిమ్స్ నుంచి తిహార్ జైలుకు తరలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ప్రజాస్వరం) : ఢిశ, చెబడెస్: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అస్వస్థతకు గురికాగా జైలు అధికారులు ఆమెను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఎయిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు జ్వరం, గొంతునొప్పితో బాధపడుతున్న ఆమెకు వైద్యులు మెడికల్ బెస్టులు చేసి అందుకు తగిన వైద్యం అందజేశారు. దీంతో కవిత ఆరోగ్యం కాస్త నిలకడగా ఉంది. నిబంధనల ప్రకారం.. జైలు అధికారులు ఆమెను శుక్రవారం ఉదయం మళ్లీ తిహార్ జైలుకు తరలించారు. మరోసారి కవిత అస్వస్థతకు గురికావడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారిద్దరూ కవితను పరామర్శించేందుకు ఇవాళ హస్పిటల్‌కు వెళ్లనున్నట్లుగా తెలుస్తోంది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణను కోర్టులు తనిల 288 వాయిదా వేసింది. బుధవారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ కొనసాగగా ఎమ్మెల్సీ కవితను తిహార్ జైలు నుంచి అధికారులు వర్చువల్‌గా హాజరుపరిచారు.

సీఎంకు బహిరంగ లేఖ

పశుసంవర్ధక శాఖను పట్టించుకోవడం లేదని హరీశ్ విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజాస్వరం) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వ పశు వైద్యశాలల్లో మందులు లేని పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయానికి దన్నుగా, పాడిసంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని లేఖలో విమర్శలు గుప్పించారు. పశుసంవర్ధక శాఖ ముఖ్యమంత్రి వద్దే ఉండని గుర్తు చేశారు. ప్రభుత్వ పశు వైద్యశాలల్లో మందుల కొరత, 1962 పశువైద్య సంచార వాహన సేవల్లో అంతరాయం, మూగజీవాల మౌన రోదనను తొలగించడంలో ప్రభుత్వ వైఫల్యంపై తాను సీఎంకు లేఖ రాశానని హరీశ్ రావు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 'వ్యవసాయంలో దన్నుగా నిలుస్తూ, పాడిసంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణ పట్ల మీ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం శోచనీయం. పశుసంవర్ధక శాఖ కూడా మీ వద్దే ఉన్నప్పటికీ మూగజీవాల మౌనరోదనను మాత్రం పట్టించుకోవడం లేదు.' అని హరీశ్ రావు ఆ లేఖలో పేర్కొన్నారు.